ఒంగోలులో

స్పోర్ట్స్ బైకులు

హైదరాబాద్, విజయవాడలకే పరిమితమైన స్పోర్ట్స్ బైకులు ఇపుడు ఒంగోలు మార్కెట్‌లోకి వచ్చేశాయి..వీటిపవరెంత..వీటి దమ్మెంత...పూర్తి వివరాలు 4లో

SUNDAY SPECIAL

పత్రిక లోగో

మన శ్రీమంతుడు



శ్రీమంతుడు సూపర్ హిట్ అయింది. ఊరిని ఉద్ధరించే హీరో మహేష్‌బాబు చుట్టూ అల్లుకున్న ఆ సినిమాలో కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ మసాలాల ఘాటు అంతగా లేకపోయినా బాక్సాఫీసు వద్ద మాత్రం కాసుల వర్షం కురిపిస్తోంది. అత్తారింటికి దారేది రికార్డులను బద్దలు చేసి బాహుబలి తరువాత స్థానంలో నిలిచింది. .... ఇదంతా సినిమా వ్యవహారం. శ్రీమంతుడులో మహేష్‌బాబును తలపించే హీరోలు మన

మన ఊరు- మన హీరో

చుట్టూ ఉన్న సమాజంలో అనేకమంది ఉన్నారు. వారిని వెలుగులోకి తీసుకొస్తే..వారు చేస్తున్న గ్రామాభివృద్ధిని మన పత్రిక ద్వారా తెలియచేస్తే..ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. ముఖ్యంగా ఎన్ఆర్ఐలు..అలా అని ఎన్ఆర్ఐలే కావాల్సిన అవసరం లేదు..దేశంలో అనేక ప్రాంతాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన అనేకమంది తమ ఊరికి ఉపకారం చేస్తున్న వాస్తవాలను తెలుసుకుని వార్తాకథనాలుగా మలిస్తే బాగుంటుంది. అడపాదడపా ఇలాంటివి టాబ్లాయిడ్లలో రావచ్చు. కానీ, ఈ సండే స్పెషల్‌లో సిరీస్ ఆఫ్ స్టోరీస్‌గా రావాలి.

సినిమా 'శ్రీమంతుడు' మహేష్‌బాబు..మరి,మన శ్రీమంతుడు ఎవరు..? వివరాలు 2 లో

అంతరంగాలు

ఖాకీ చొక్కా వెనుక..

చేతిలో లాఠీ..పుస్తకాలతో భేటీ...మార్క్స్ తెలుసు, మానవత్వమూ తెలుసు....క్యాస్ట్రో అంటే బాగా ఇష్టం .... నేరాలను అదుపు చేస్తాం..నిర్మూలించలేం...ఆ సంఘటన మనసును కలిచివేసింది...సాక్షితో ఎస్పి శ్రీకాంత్ అంతరంగం

కేవలం ఐఎఎస్, ఐపిఎస్‌లతోనే కాదు..పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, విభిన్న సందర్భాల్లో వార్తల్లోకెక్కే వ్యక్తుల అంతరంగాన్ని ఆవిష్కరించే ప్రత్యేక ఇంటర్వ్యూలను 'అంతరంగాలు' శీర్షిక కింద ప్రచురిస్తాం

ప్రకాశం జిల్లా ఎస్పి చెరుకూరి శ్రీకాంత్

వివరాలు 2 లో

ఆదివారం ప్రత్యేకం

మన ఊరు శ్రీమంతుడు

నెప్పల సుబ్బరాయుడు, ఏరోనాటికల్ ఇంజనీర్ (రిటైర్డ్), వాషింగ్టన్

దీపం కింద చదువుకున్నాను
ఈ గ్రామానికి వెలుగునివ్వాలని వచ్చాను
గుడిసెలేని గ్రామమే లక్ష్యం
ప్రాథమిక పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటు
యువతకు కంప్యూటర్‌లో శిక్షణ
కోటి రూపాయలతో రక్షిత మంచినీటి పథకం

గ్రామంలో యువతకు కంప్యూటర్ శిక్షణా కేంద్రం ఏర్పాటు

అమెరికాలో ఉన్నా అమ్మ ఒడి మరువని నెప్పల సుబ్బరాయుడుతో ప్రత్యేక ఇంటర్వ్యూ

అంతరంగాలు

ఖాకీ చొక్కా వెనుక..

విఐపిల లైఫ్‌స్టయిల్‌నూ, వారి మనోగతాన్నీ, భావజాలాన్నీ ఆవిష్కరించే ఇంటర్వ్యూ ఇది. ఎస్‌పి, జిల్లా కలెక్టర్లు. ఎంపి, ఎమ్మెల్యే, మంత్రులు మాత్రమే కాదు. వార్తల్లో వ్యక్తులుగా ఉన్న ఎవరితోనైనా ఈ శీర్షిక కింద ఇంటర్వ్యూ చేయవచ్చు. పాఠకులకు ఆసక్తికరంగా ఉండాలంతే.

ఇచ్చోటనే

భాగ్యనగర్‌లో కాంచన లాయరుపేటలో భానుమతి

వెండితెర వేల్పులు, అలనాటి సినీ నటీమణులు భానుమతి, కాంచనల సొంత ఊరు ఒంగోలు. వారిక్కడే పుట్టి పెరిగారు. నగరంలోని భాగ్యనగర్ రెండవ వీధిలో కాంచన ఇల్లు ఇప్పటికీ అలాగే ఉంది. ఆ విశేషాలు..

క్లౌవ్ లేనిదే ఒంగోలు లేదు

రైల్వేస్టేషన్ ఆయన పుణ్యమే
మిషన్ ఆసుపత్రి ఆయన చలువే
వందేళ్ళ చర్చి ఆయన జ్ఞాపకమే

మనకు తెలియని మన చరిత్ర

ఒంగోలుకు బ్రిటీష్ కలెక్టర్ క్లౌ చేసిన సేవలు నిరుపమానం. ఆయన సేవా దృక్పధానికి గీటురాళ్ళుగా నిలిచే ఆనవాళ్ళు ఇంకా అలాగే ఉన్నాయి. కొత్తపట్నం సముద్రతీరం నుంచి వెళ్ళాల్సిన రైలు మార్గాన్ని ఒంగోలు మీదుగా మళ్ళించింది ఆయనే. పేద ప్రజల వైద్యం కోసం మిషన్ ఆసుపత్రిని నిర్మించిందీ ఆయనే. వందేళ్ళకు పైగా వయసుతో ఇప్పటికీ నిత్యనూతనంగా కనిపిస్తున్న చర్చి నిర్మాణ సొబగులను ఏర్చికూర్చి పర్యవేక్షించిందీ ఆయనే. ఒంగోలు చరిత్రలో విడదీయలేని అపురూప పేజీ క్లౌపై ప్రత్యేక కథనం..

ఆనాడు ప్రకాశం పంతులు నివసించిన భవనం ఇదే. ఆ భవనంలో ఇలాంటి రాజకీయ సమావేశాలు అనేకం నిర్వహించేవారు

ఐలాండ్ విల్లా

'ప్రకాశం' పంతులు నివాసమిదే

ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మన జిల్లాకు ఎంతో ఖ్యాతి తెచ్చిన స్వాతంత్ర్యయోధుడు, త్యాగధనుడు టంగుటూరు ప్రకాశం పంతులు ఒంగోలులోని ఈ ప్రాంతంలోనే నివసించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆస్తులు హారతి కర్పూరంలా అరిగిపోయినా ఆయన బతికినంతకాలం ఈ స్థలంలో ఐలాండ్ విల్లా పేరుతో ఉన్న సొంత భవనంలో నివసించారు. రాజకీయ చర్చలు, సమావేశాలు ఇక్కడే జరిగేవి. ఎంతో మంది ప్రముఖులు ఆ భవనానికి వచ్చి పోయేవాళ్ళు. ఆయన పోయాక ఆ భవనం కూడా శిథిలమైంది. పట్టించుకునే వారు లేరు. ఆ స్థలాన్ని కూడా వారసులు అమ్మేశారు. ఆ స్థలంలో ఇపుడు రెసిడెన్షియల్ కాలేజీ భవనం ఉంది. మరి..ఆయన నివసించిన భవనం ఎలా ఉంటుంది..దాని విశేషాలేమిటి..ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ మాచిరాజు రామచంద్రరావు ఆ భవనం ఎలా ఉంటుందో తన కుంచె ద్వారా చెప్పారు. ఆ చారిత్రక సంపదకు చిత్రిక పట్టారు. ఇదే ఐలాండ్ విల్లా

ఆదివారం ప్రత్యేకం

బిగ్ బజార్

ఈ వారం కూపన్

ప్రియమైన పాఠకులకు ఈ వారం కానుక

ఈ పేపర్ కటింగ్‌ను తీసుకుని ట్రంకురోడ్డులోని బిగ్‌సి షోరూంకు వెళ్లండి. 900 రూపాయలు విలువచేసే నోకియా 1122 బేసిక్ మొబైల్‌ను కేవలం 200 రూపాయలకే తీసుకోండి. ఈ ఆఫర్ ఈ రోజు ఉదయం 10 నుంచి 11 గంటల వరకే. అది కూడా మొదట వచ్చిన 20 మందికి మాత్రమే. త్వరపడండి

ఒంగోలులో

స్పోర్ట్స్ బైకుల దూకుడు

ఒంగోలులో స్పోర్ట్స్ బైకులు చక్కర్లు కొడుతున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖలకు పరిమితమైన బజాజ్, హోండా స్పోర్ట్స్ బైకులను ఒంగోలు మార్కెట్‌లోనూ ప్రవేశపెట్టారు. ఒంగోలు మార్కెట్‌ను అంచనా వేసేందుకు లిమిటెడ్ ఎడిషన్‌గా వీటిని

విడుదల చేశారు. హోండా కెబిజెడ్ 350 స్పోర్ట్స్ బైకు ఇపుడు షోరూంలో ప్రదర్శనకు ఉంచారు. దీని విలువ కేవలం రెండు లక్షలా పదిహేను వేలు (2.15 లక్షలు) మాత్రమే. బజాజ్ కూడా పల్సర్ వెర్షన్‌లోనే స్పోర్ట్స్ బైకును ఒంగోలు మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. మరయితే, దీని రేటు ఎంతనుకున్నారు..? జస్ట్ హోండా బైకు కన్నా 12 వేల ఎక్కువ. 2.27 లక్షల రూపాయలు మాత్రమే. మరయితే, వీటి హార్స్ పవరెంత..వీటి వేగమెంత..ఇంజన్‌లో దమ్మెంత.. ఒంగోలు రోడ్ల మీద వీటిమీద సవారీ ఎంతవరకు కరెక్టు..?ఇప్పటికే ఈ బైకును నడుపుతున్న వారు ఏం చెబుతున్నారు..? ఒంగోలు మార్కెట్‌లో స్పోర్ట్స్ బైకులపై ప్రత్యేక కథనం.

CENTRE SPREAD

బిజినెస్ మెన్

నాడు టి.వి మెకానిక్ నేడు మల్టీప్లెక్స్ ఓనర్

కింది స్థాయి నుంచి ఎదిగి స్వయంకృషితో ఎదిగిన ఎంటర్‌ప్రీనియర్‌ను పరిచయటం చేయటం ఈ స్టోరీ ఉద్దేశ్యం. అతని

విజయం వెనుక..

ఎదుగదలలో ఏర్పడ్డ అవరోధాలు, వాటి ఎదుర్కొన్న తీరు, అతని బిజినెస్ ఫిలాసఫీ, ఎదుగుదలకు దారి తీసిన ప్రధాన లక్షణాలు ఈ స్టోరీలో ఉండాలి. ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలి

న్యూ షోరూం...

గుంటూరు రోడ్డులో రిలయన్స్ ట్రెండ్స్

ఒంగోలులో కార్పొరేట్ కంపెనీలు తమ రిటైల్ షోరూంలను ప్రారంభిస్తున్నాయి. ఒంగోలులోని నవభారత్ థియేటర్ వద్ద గుంటూరు రోడ్డులో రిలయన్స్ తాజాగా రిలయన్స్ ట్రెండ్స్‌ను ప్రారంభించింది. ఈ షోరూంలో కొనుగోలుపై అనేక ఆఫర్లు ప్రకటించారు. బ్రాండెడ్ వస్త్రాలు కొనుగోలు చేయాలనుకునేవారిని ఈ షోరూం ఆకర్షిస్తోంది.

ఆఫర్‌జోన్

సిరికళలో చీరల మేళ

ఒంగోలు మంగమూరుడొంలో ఇటీవల ప్రారంభించిన సిరికళ షోరూంలో చీరల మేళ ప్రారంభించారు. ఈ మేళ సందర్భంగా చీరల కొనుగోలుపై పలు అనేక ఆఫర్లు ప్రకటించారు. 1190 రూపాయలు విలువ కలిగిన మైసూర్ శిల్క్ శారీని కేవలం 350 రూపాయలకే ఫ్యాక్టరీ ప్రైస్‌కు అమ్ముతున్నట్టు షోరూం నిర్వాహకులు ప్రకటించారు.

ఖజానాలో గాజుల పండుగ

ఒంగోలు కర్నూల్‌రోడ్డులో ఉన్న ప్రముఖ జ్యుయలరీ షోరూం 'ఖజానా'లో బ్యాంగిల్స్ మేళ ప్రారంభించారు. ఆషాడమాసం సందర్భంగా ఈ మేర ఈనెల 24 వరకు కొనసాగుతుంది. అన్ని రకాల డిజైన్ బ్యాంగిల్స్‌పై కేవలం 5శాతం తరుగుతో గాజులు విక్రయిస్తున్నారు. మేకింగ్ చార్జీలు కూడా లేవని ఒక ప్రకటనలో ఖజానా ప్రకటించింది.



మెగా మార్ట్‌లో 1+1 ఆఫర్

ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద ఉన్న మెగామార్ట్ మెన్స్ షోరూంలో అన్ని రకాల వస్త్రాలపై 1+1 ఆఫర్ ప్రకటించారు.ఈ ఆపర్ ఈనెల 21వరకు ఉంటుంది.

LOCAL BUSINESS PAGE

ఆదివారం ప్రత్యేకం

బిగ్ బజార్

'అంద'మైన వ్యాపారం



నగరంలో పెరుగుతున్న బ్యూటీ పార్లర్లు
ప్రతి ప్రధాన వీధిలో రెండు సెంటర్లు
కాస్మొటిక్ టర్నోవర్ ఏడాదికి 2 కోట్లు
త్వరలో అనూస్ బ్రాంచ్

'రియల్' స్టోరీ

దిగి వస్తున్న ఫ్లాట్ల ధరలు

మంగమూరు డొంకలో
15 లక్షలకే
డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు
సంతపేటలో 30 నుంచి
35 లక్షలు
త్వరలో పూర్తికానున్న
బి.ఆర్ మెగా టౌన్‌షిప్

రియల్ స్టోరీలో రియల్‌ఎస్టేట్ , దాని అనుబంధ అంశాలపై స్టోరీలు ఇస్తాం. స్థలాలు, పొలాల ధరలు, అపార్ట్‌మెంట్ ఫాట్ల కొనుగోలు, అమ్మకాలు, వాటి ధరలు, ఇంటి అద్దెలు, ఇంటీరియర్ తదితర అనేక విషయాలపై స్టోరీలు ఇస్తాం.

ఆదివారం ప్రత్యేకం

గుండ్లకమ్మ

ప్రకాశం జిల్లా సాహితీ జలధార



ఎర్రనపీఠం

ఆయా జిల్లాలకు చెందిన పూర్వ సాహితీ, కళా వైభవాన్ని..ఆ ప్రాశస్త్యాన్ని ఈ తరానికి తెలియచేసే వ్యాసం ఉండాలి. ఎవరైనా కవి, రచయిత, రంగస్థల కళాకారుడు, చిత్రకారుడు ఎవరైనా కావచ్చు. పాతతరం వారై ఉండాలి. వారు రాసిన ప్రసిద్ధ పుస్తకం, దాని పరిచయం..కళాకారుడైతే అతని విశేషాలతో, ఫొటోలతో కూడిన ఆసక్తికరమైన వ్యాసమై ఉండాలి. ఈ వ్యాసాన్ని ఆ పాతతరం వారి గురించి సాధికారికంగా తెలియచేయగలిగిన రచయితలతో రాయించాలి. ఆ రచయిత రాసిన ప్రసిద్ధ గ్రంధం, అప్పటి సమకాలిన పరిస్థితులు, ఆ రచయిత భావజాలం, అప్పటి ప్రభావాలు..వీటిన్నిటి గురించి ఈ తరానికి తెలియచేయటం, వారిని స్మరించుకోవటం ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశ్యం.

వర్తమానం

ఈ తరం రచయితలు, కవులు ఎంతోమంది శక్తివంతంగా రాస్తున్నారు. సమాకాలీన సమాజంలోని అన్ని విషయాలపై స్పృహతో వ్యవహరిస్తున్నారు. అన్ని జిల్లాల్లో వీరి సంఖ్య ఎక్కువగానే ఉంది. అలాంటి వారిని, వారి రచనలు పరిచయటం చేయటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం. వారి ఫొటోలు, రచనల తాలూకు ఫొటోలు, రచనా విశేషాలు ఈ వ్యాసంలో ఉంటాయి

ఈ వారం

కొత్త పుస్తకాల పరిచయం..ఆవిష్కరణల వివరాలు..సాహితీ సభలు, సమావేశాలు..గతవారంలో నిర్వహించినవీ, ఈ వారంలో నిర్వహించబోయే వాటి వివరాలను వాటి ప్రాధాన్యతలను బట్టి ఫొటోలతో సహా వివరాలందించే శీర్షిక ఇది

ప్రకాశం జిల్లా రచయితల సంఘం (ప్రరసం) ఆధ్వర్యంలో ప్రవచనం

ఒంగోలు గాయత్రీ మందిరంలో డాక్టర్ రాంగోపాల్ ఆధ్వర్యంలో హరికథాగానం

కొన్ని రహస్యాలు

చరిత్ర నేనూహించలేను
అద్భుత క్షణాలని
మన కోసం వెచ్చించిన
రాగమేదో అనేకానేక
రంగులతో నడుస్తుంది
ఆ తర్వాత ఓ మాయ



నాగభైరవ స్ట్రీట్

మనల్ని కమ్మేస్తుంది
ఆ రూపం నిరంతరం
వెంటాడుతోంది

-శ్రీరామ కవచ సాగర్

దేహ శలభం



రుతువు మారుతున్నప్పుడు
ప్రకృతి దు:ఖిత మది
అవుతున్న దృశ్యం
నింగి వర్షించినపుడు
నేల మూగబోతున్న దృశ్యం
సుమం రాలుతున్నప్పుడు
సౌరభం గాయపడుతున్న దృశ్యం
మనిషి మరణిస్తున్నపుడు మాత్రం
మనిషే మహదానంద
చిత్తుడవుతున్న దృశ్యం

- వంశీకృష్ణ

గ్యాలరీ

ఈ స్టేడియం మనదే

వాలీబాల్‌లో అద్దంకి విద్యార్థినులకు కాంస్య పతకం

పరుగో..పరుగు

100 మీటర్స్ పరుగులో వేటపాలెం విద్యార్థినుల రికార్డు

కబడ్డీలో కూత పెడుతున్న చీరాల విద్యార్థులు

ఫుట్‌బాల్ పిడుగులు

ఒంగోలు మినీ స్టేడియంపై 'శాప్' నిర్లక్ష్యం

పిచ్చిమొక్కలు

పీకలలోతు నీళ్ళు

అసంపూర్తి నిర్మాణాలు

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

ఆందోళనలో క్రీడాభిమానులు

స్కూల్..ప్లస్

సకల కళా చిన్నారులు

అలరించిన చిన్నారుల కూచిపూడి నృత్యం

ఢిల్లీలో ప్రతిభ చాటిన ఒంగోలు బాలికలు

తబలా..తబలా..

10 గంటలపాటు ఏకధాటిగా..

ప్రేక్షకులకు వీనులవిందు చేసిన అవినాష్

బొమ్మల కొలువు

చిత్రకళలో రాణిస్తున్న చిన్నారులు

ఒంగోలులో పెరుగుతున్న డ్యాన్స్ శిక్షణా కేంద్రాలు

వెస్టర్న్ డ్యాన్స్‌లో పిల్లల ఆసక్తి

స్కూల్ క్యాంపస్‌లలోనే ప్రత్యేక శిక్షణ

ఒంగోలు బ్రూస్‌లీలు

కరాటే శిక్షణపై చిన్నారుల మక్కువ ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులు